# కాంగ్రెస్ వస్తే కష్టాలే..

- ఎన్నికలప్పుడు వచ్చేవారిని ఓడించాలి
- కారు గుర్తుకు ఓట్లేసి ఆశీర్వదించండి
- ఎల్లవేళలా సేవకుడిగా పనిచేస్తా..
- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి
- బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- కంది మండలంలో ఎన్నికల ప్రచారం
- కొండాపూర్ మండలంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కంది : చిమ్నాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు డప్పు చప్పుళ్లు, మంగళ హారతులతో స్వాగతం



కొండాపూర్ : అనంతసాగర్ గ్రామంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న చింతా ప్రభాకర్ సతీమణి అరుణ



కంది మండలకేంద్రంలో సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచారం



కంది : చిమ్నాపూర్ గ్రామంలో మాట్లాడుతున్న చింతా ప్రభాకర్

కంది/ కొండాపూర్, నవంబర్ 16 : కాంగ్రెస్ పార్టీల ఇస్తున్న హామీలను నమ్మి ఓటే వేస్తే కష్టాలు తప్పవని, ఇప్పటికే కర్ణాటక రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించాలని, అభివృద్ధితోపాటు సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లో గెలిపించాలని సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ కోరారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లేసి తనను నిండు మనస్సుతో ఆశీర్వదించి, గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ప్రాణం ఉన్నంతవరకు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీనిచ్చారు.

కంది మండలంలోని చిమ్నాపూర్, కంది, చేర్యాల్, మామిడిపల్లి, కౌలంపేట గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో డప్పుచప్పుళ్లు, మంగళహారతులు, పటాకులు కాలుస్తూ చింతా ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికారు. ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో చిమ్నాపూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారసభలో చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అన్నివిధాలుగా అభివృద్ధి చెందాయన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు పాలనలో చేయని అభివృద్ధిని, సీఎం కేసీఆర్ పదేండ్లలో చేసి చూపించారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా నిలిచిన బీఆర్ఎస్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలిచి తనను ఆశీర్వదించాలని, మూడో సారి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఎప్పుడైనా గ్రామాలకు వచ్చాడా? అని ప్రశ్నించారు. ధర్మసాగర్ గ్రామంలో భూసమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తానని హామీనిచ్చారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఖాజాఖాన్, సర్పంచ్ విమల ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు కంది మండ లకేంద్రంలో చింతా ప్రభాకర్‌కు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. పాండురంగ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చేర్యాల్‌లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చేర్యాల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రచార సభ నిర్వహించారు.

**★ బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు**

కంది మండలంలోని చేర్యాల్, జుల్కల్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. 14 రోజులు కష్టపడి పని చేయండి.. ఐదేండ్లుగా మీకు నేనే సేవకుడిగా పని చేస్తానని హామీనిచ్చారు. ఎవరికివారే ఎమ్మెల్యే అభ్యర్థినని అనుకొని పని చేయాలని సూచించారు.

కార్యక్రమంలో ఎంపీపీ సరళాపుల్లారెడ్డి, జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, నేతలు రామకృష్ణారెడ్డి, సాయిగౌడ్, ఆరుట్ల రాంరెడ్డి, చేర్యాల్ ప్రభాకర్, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే గిరిజనుల సంక్షేమం**

**★ కొండాపూర్ మండలంలో చింతా అరుణ ప్రచారం**

బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని కొండాపూర్ మండలంలో ఆయన సతీమణి అరుణ ప్రచారం చేశారు. అనంతసాగర్, సైదాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని కోరారు.

కొండాపూర్ మండలంలోని సైదాపూర్‌తండా, రాంపూర్ తండా, గోటీలగుట్ట, మాచేపల్లి, సీతారాంకుంట, దొబ్బకుంట, హరీదాస్‌పూర్, రాజీవ్‌తండాల్లో చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని హైదరాబాద్‌కు చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ అనితానాయక్ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే తండాల్లో అభివృద్ధి జరిగిందని వివరించారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ లక్ష్మీరామచందర్, సర్పంచ్‌లు మాణయ్య, ఎంపీటీసీలు మమతాగోవర్ధన్‌రెడ్డి, సంతోషాసంతోష్‌రెడ్డి, లలీతామోహన్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అర్చనాఅంజిరెడ్డి, ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు అమీనోద్దీన్, మాజీ జడ్పీటీసీ రాధాబాయిమల్లాగౌడ్, సొసైటీ డైరెక్టర్ జైరాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, ఎన్నికల ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, నాయకులు రాములునాయక్, ధరమ్‌సింగ్, జయేందర్, నమ్యా, రాజు, సునీల్, రమేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్ : గిరిజన తండాలో ప్రచారం చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ అనితానాయక్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**Format C-1**
**(for Candidate to publish in Newspapers, TV)**
**Declaration about Criminal Cases**
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **SRI MAHAREDDY BHUPAL REDDY**
H.No. 4-92, Khanapur (K), Kalher Mandal, Sangareddy District-502371

Name of political party: **"BHARAT RASHTRA SAMITHI"**

Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023**

*Name of Constituency: **35-NARAYANKHED**

**I SRI MAHAREDDY BHUPAL REDDY,** a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for Criminal Offences | |
|---|---|---|---|---|---|
| | Name of the Court | Case No and Status of case | Section(S) of Acts Concerned and brief Description of Offence(S) | Name of Court & Date(s) of order(s) | Description of Offence(s) & punishment imposed |
| 1. | Additional Judicial Magistrate of First Class Sangareddy | C No:14 of 2023 Additional Judicial Magistrate of First Class Sangareddy | U/s.500, 501, R/W 34 IPC Allegation of defamation Appeal/application for revision has filed against the proceedings with vide CRLP No: 3884 of 2023 | Nil | Nil |
| 2. | Metropolitan Magistrate for Railways, Secunderabad | CC.No: 849/13 | U/s 147 and 145(b) R/w Railway Act-2003 | 28.06.2013 Imposed a fine of Rs. 600/- in CC.No: 849/13 | Hon'ble Magistrate Court, Railways, Secunderabad Imposed a fine of Rs. 600/- under CC.No:849/13 |

In the case of election to council of States or election to Legislative council by MLAs/ mention the election concerned in place of name of constituency

**Sd/- Signature of Candidate**
**MAHAREDDY BHUPAL REDDY**